క్లుప్తంగా

'పురం' వన్‌టౌన్ ఎస్‌ఐగా అరుణ్‌బాషా



హిందూపురం: హిందూపురం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఎస్‌ఐగా అరుణ్‌బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డీఆర్‌ఆర్‌బీ నుంచి వన్‌టౌన్‌కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అరుణ్‌బాషా బాధ్యతలు స్వీకరించారు.

నేడు పూలే జయంతి

పెనుకొండ: పట్టణంలోని ఎమ్మెల్యే శంకరనారాయణ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాగలూరుబాబు, టౌన్ వైస్ కన్వీనర్ బోయ నరసింహ తెలిపారు. పట్టణ ప్రజలు, వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు హాజరుకావాలన్నారు.

శ్మశాన వాటికకు భూమి కేటాయింపు



భూమి పత్రాలను దళితులకు అందజేస్తున్న తహసీల్దార్ హసీనా సుల్తానా

రొళ్ల: మండలంలోని రొళ్ల, బీజీ హళ్లి, రత్నగిరి, ఎం.రాయాపురం పంచాయతీల్లో దళితులకు శ్మశాన వాటికకు 10.73 సెంట్లను కేటాయించినట్లు తహసీల్దార్ హసీనాసుల్తానా తెలిపారు. ఇందులో భాగంగానే సోమవారం దళిత సంఘాల నాయకులకు భూమికి సంబంధించిన పత్రాలు అందజేశామన్నారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

చిలమత్తూరు: వైద్య సిబ్బంది పీహెచ్‌సీకి వచ్చే వారితో సఖ్యతగా మెలగాలని ఎంపీపీ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ పురుషోత్తమరెడ్డి అన్నారు. సోమవారం ఆయన పీహెచ్‌సీలో వైద్యాధికారి, జూనియర్ వైద్యులతో సమావేశమై పలు సూచనలు, సలహాలిచ్చారు. ఇటీవల కాలంలో వైద్యుల మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ నేపథ్యంలో ఆయన చురకలంటించారు. ఒకరు లేనప్పుడు మరొకరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రామకృష్ణ, వైద్యులు మిత్ర, తేజశ్విని, వీరాపురం సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు..

తప్పెట కొడుతూ ప్రచారం



తప్పెట కొడుతూ ప్రచారం చేస్తున్న జేడీఎస్ అభ్యర్థి

పావగడ: తాలూకా పరిధిలోని వైఎన్ హొసకోట హోబళి దళవాయిపల్లి గ్రామంలో సోమవారం జేడీఎస్ అభ్యర్థి తిమ్మరాయప్ప తప్పెట కొడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు జేడీఎస్ నేత సాగడు వెంకటేశ్ సైతం ప్రచారంలో పాల్గొన్నారు.

గ్యాస్ డోర్ డెలివరీ చేయాలని నిరసన

హిందూపురం టౌన్: వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ డోర్ డెలివరీ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గ్యాస్‌ను ఉచితంగా డోర్‌డెలివరీ చేయాల్సి ఉన్నప్పటికీ రూ.100ల నుంచి రూ.150 వసూలు చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. పౌరసరఫరాలశాఖ అధికారులు తనిఖీలు చేసి నిబంధనలు ఉల్లంఘించిన ఏజెన్సీలను సీజ్ చేయాలన్నారు.

వలస కార్మికుడి మృతి



మృతుడు జైలాల్ ఠాకూర్

హిందూపురం: హిందూపురం మార్కెట్‌యార్డు సమీపంలోని మైలర లింగేశ్వర కోల్డ్ స్టోరేజ్‌లో పని చేసే బీహార్ వలస కార్మికుడు మృతి చెందినట్లు సోమవారం టుటౌన్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కోల్డ్‌స్టోరేజ్‌లో కొందరు బీహార్ వలస కార్మికులు పనిచేస్తున్నారు. నెలరోజుల క్రితం పనిలో చేరిన జైలాల్‌ఠాకూర్ (57) రాత్రి ఆయాసంతో బాధపడుతుండగా అక్కడి వారు అతన్ని ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. విషయాన్ని బీహార్‌లోని జైలాల్‌ఠాకూర్ బంధువులకు తెలియజేశామని, భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కంటైనర్



చిలమత్తూరు: మండలంలోని 44వ నంబరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున కంటైనర్ వాహనం డివైడర్‌ను ఢీకొనడంతో కంటైనర్ ముందుబాగం పూర్తిగా దెబ్బతినింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'

- గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు

'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం జోరుగా సాగుతోంది. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పర్యటిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిని తెలియజేస్తూనే గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను ఎలా మోసం చేశారో వివరిస్తున్నారు.



మడకశిర: 10వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రొద్దం: వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలుపించుకుందామని సచివాలయాల సమన్వయకర్త ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కొనసాగించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ ముఖ్యనాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు చేసిన మోసాన్ని వివరిస్తూనే వైఎస్సార్‌సీపీ హయాంలో జరుగుతున్న సంక్షేమ లబ్ధిని వివరించారు.

గుడిబండ: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రతి గ్రామంలోఅపూర్వ స్పందన లభిస్తోందని ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, మండల జేసీఎస్ కన్వీనర్ కె.శివకుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గత ప్రభుత్వంలో పచ్చ కండువాలు వేసుకున్న వారికే సంక్షేమ పథకాలు అందించే వారని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యంజారేగౌడు, రంగస్వామి, లక్ష్మీనారాయణ, గౌరమ్మ , తదితరులు పాల్గొన్నారు.

పరిగి: రాబోయే మూడు దశాబ్దాల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే కోరుకుంటున్నాం.. అందుకే మేమంతా ఆయన పక్షానే నిలబడతామని ప్రజలు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని మోదా, కొడిగెనహళ్లి, హొన్నంపల్లి, ఊటుకూరు, శాసనకోట తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, సర్పంచులు మంజునాథ్‌రెడ్డి, శ్రీరామప్ప, దిలీప్, అంజి, నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మారుతీరెడ్డి, అమరావతి, నాయకులు నరసింహారెడ్డి, బాబురెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: పట్టణంలోని పలు వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. సోమవారం పట్టణంలోని 4, 6, 18, 19, 22, 23, 24, 26, 28, 32, 35 వార్డుల్లో కౌన్సిలర్లు, గృహసారథులు, కన్వీనర్లతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, షేక్‌రెహానా, పర్వీనాబాను, ముస్తక్, ఆయుబ్, నాగేంద్రబాబు, మల్లికార్జున, రేష్మాబాను, జయరామప్పతోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలో 16 గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో సోమవారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వారి అనుమతితో ఇంటి తలుపునకు స్టిక్కర్లను అతికించారు. ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను నమోదు చేసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోని సంక్షేమ పథకాల తేడాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. లబ్ధిపొందిన వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి బుక్లెట్‌లు, స్టిక్కర్లు, రసీదులు ఇచ్చి వారి నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ పేదలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మ, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్కతో పాటు సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి కుటుంబానికీ చేస్తున్న మంచిని వివరించారు.



హిందూపురం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ



మడకశిర మండలం ఆర్.అనంతపురంలో..

పెనుకొండ: ముఖ్యమంత్రి జగనన్నతో సంక్షేమ సిద్ధిస్తుందని, టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే క్షామం తాండవిస్తుందని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం బోయగేరి, వజ్రాలపేట, తోటగేరిల్లో నిర్వహించారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్లు సునీల్, నందిని, జయశంకరరెడ్డి, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, రామాంజినేయులు, నాయకులు బోయబాబు, శ్రీరాములు, శంకరరెడ్డి, రాము, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని కాకి, ఎం.రాయాపురం, బీజీ హళ్లి పంచాయతీలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుతం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. తర్వాత ఇంటి డోర్లకు 'మా నమ్మకం నువ్వే జగనన్న' స్టిక్కర్లను అతికించారు.



రొద్దం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పరిగి: హొన్నంపల్లిలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజా మద్దతు లభిస్తోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ఆయన సోమవారం పట్టణంలోని 10, 11వ వార్డుల పరిధిలో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఇష్టంతో మనస్ఫూర్తిగా ఈ కార్యక్రమానికి స్వాగతం పలుకుతున్నారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడంతోనే తమ బతుకులు బాగుపడుతున్నాయని, ఇలాంటి ముఖ్యమంత్రిని తాము పోగొట్టుకోమని చెబుతున్నారని తెలిపారు. ప్రజల్లో వైఎస్ జగన్‌పై ఏమాత్రం వ్యతిరేకత లేదన్నారు. ప్రతి పక్షాలు అనవసరంగా అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కౌన్సిలర్లు తిమ్మక్క,అన్సర్, అంజన్‌కుమార్ యాదవ్, నాగేంద్ర, స్థానిక నాయకులు జయరాజు, మంజునాథ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలసిన ఫెడరేషన్ చైర్మన్



ఎమ్మెల్యే శంకరనారాయణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న నరసింహగౌడ్

పెనుకొండ: ఉమ్మడి అనంతపురం జిల్లా గొర్రెలు, మేకల కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ పసుపుల నరసింహగౌడ్ సోమవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణను తన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఆయన ఉమ్మడి జిల్లాల గొర్రెలు, మేకల కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. రాప్తాడు జెడ్పీటీసీ సభ్యులు హేమావతి, ఆదినారాయణ, డైరెక్టర్ క్రిష్టప్ప, హరికృష్ణ, చిట్రా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

హిందూపురం: నియోజకవర్గ వ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. సోమవారం 18 పరీక్ష కేంద్రాల్లో గణిత పరీక్ష జరిగింది. మొత్తం 4,517 మంది విద్యార్థులకుగాను 3,960 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. 43 మంది గైర్హాజరయ్యారన్నారు.

పెనుకొండ: నియోజకవర్గంలో సోమవారం టెన్త్ పరీక్షలు సజావుగా జరిగాయి. పెనుకొండ మండలంలో 760 మంది విద్యార్థులకుగాను 9 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ గంగప్ప తెలిపారు. గోరంట్లలో 1339 మందికిగాను 1313 మంది, రొద్దంలో 637 మందికి 625 మంది పరీక్ష రాసినట్లు చెప్పారు. పరిగి మండలంలో 710 మందికిగాను704 మంది, సోమందేపల్లిలో 586 మంది విద్యార్థులకుగాను 583 మంది పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.

మడకశిర: నియోజకవర్గంలో సోమవారం 17 కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు జరిగాయి. మొత్తం 3,388 మంది విద్యార్థులకు గాను 3,341 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 47 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. మడకశిరలో 22, రొళ్లలో ఒకరు, గుడిబండలో 10, అమరాపురంలో 11, అగళిలో ముగ్గురు చొప్పున విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఉద్యోగాలు భర్తీ చేయండి

హిందూపురం టౌన్: వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని బీజేపీ నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని బీపీఎల్ షోరూమ్ వద్ద జాబ్ క్యాలెండర్‌పై బీజేపీ .ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె సాయి దేవానంద్, జిల్లా అధ్యక్షుడు రవితేజారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ హైడ్రామాకు చెక్

- రాస్తారోకోను తమకు అనుకూలంగా మలచుకునేందుకు యత్నం
- భూమి పూజ చేసి రోడ్డు పనులను ఎందుకు చేయలేదో చెప్పాలన్న జనం
- సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన తమ్ముళ్లు



నిరసనలో పాల్గొన్న ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

లేపాక్షి: టీడీపీ నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. రోడ్డు వేయాలంటూ ప్రజలు చేస్తున్న రాస్తారోకోలో హైడ్రామాకు యత్నించిన తమ్ముళ్లను జనమే నిలదీశారు. భూమి పూజ చేసి ఎందుకు రోడ్డు వేయలేదో చెప్పాలని ప్రశ్నించడంతో నాయకులు నీళ్లు నమిలారు. వివరాల్లోకెళితే... లేపాక్షి మండలంలోని సి.వెంకటాపురం, ఓబుళాపురం గ్రామాలకు రోడ్డు ఏర్పాటు చేయాలంటూ ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు సోమవారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. బిసలమానేపల్లిలోని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. అయితే ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు రాస్తారోకోలో హైడ్రామా చేయడానికి యత్నించారు. టీడీపీ జెండాలు, టోపీలు, కండువాలు పట్టుకుని రాస్తారోకో వద్దకు వచ్చి నిరసన తెలపడానికి యత్నించారు. స్థానిక ప్రజలతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు కూడా వారిపై తిరగబడ్డారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నో ఏళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఈ రోడ్డు సమస్య గుర్తుకు రాలేదా? 8 ఏళ్ల క్రితం ఎమ్మెల్యే బాలకృష్ణ ఈ రోడ్డుకు భూమి పూజ చేశారు? ఎందుకు పూర్తి చేయలేక పోయారని నిలదీసారు. దీంతో టీడీపీ నాయకులు మిన్నకుండి పోయారు. తహసీల్దార్ బాబు, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితి సమీక్షించి పంచాయతీరాజ్ ఇంజినీర్‌కు సమాచారమిచ్చారు. డీఈ మల్లికార్జున మాట్లాడుతూ బిసలమానేపల్లి నుండి వెంకటాపురం, ఓబుళాపురం వరకు మడకశిర ప్రాజెక్ట్ కింద బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.65 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అయితే కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో టెండర్ కాలవ్యవధి 5 నెలల క్రితం ముగిసిందన్నారు. ఈనెల 13న టెండరుకు పిలుస్తారని, టెండర్‌లో పాడిన నెలరోజులకు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు రాస్తారోకో విరమించారు.

మాజీ సైనికుల సంక్షేమానికి కృషి

మడకశిర: నియోజకవర్గంలోని మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తామని మడకశిర నియోజకవర్గం మాజీ సైనికుల సంఘం గౌరవాధ్యక్షుడు కల్లప్ప తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాజీ సైనికులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే మడకశిరలో మాజీ సైనికుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. కార్యాలయాన్ని ప్రారంభించడానికి సహకారం అందించిన న్యాయవాది గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మానవ హక్కుల పరిరక్షణకు సహకరించండి

పెనుకొండ: మానవ హక్కుల పరిరక్షణకు తగిన సహకారం అందించాలని మానవ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు షమీవుల్లా, జయరాములు, సిరాజుద్దీన్, చలపతి తదితరులు అధికారులను కోరారు. సోమవారం నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, తహసీల్దార్ స్వర్ణలత తదితరులను వారి కార్యాలయంలో కలిశారు.

తప్పిన ప్రమాదం

సోమందేవపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం నిప్పు పెట్టారు. చుట్టుపక్కల గడ్డి ఎక్కువగా ఉండడంతో మంటలు దట్టంగా వ్యాపించాయి. పక్కనే పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలు ఉండగా మంటలు ఎక్కువ కావడంతో అక్కడున్న వారు ఆందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారంతో ఫైర్‌స్టేషన్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పారు. ఎస్‌ఐ విజయ్ కుమార్ అక్కడికి చేరుకొని పరిశీలించారు.

పనితీరు మార్చుకోకపోతే చర్యలు

- మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆగ్రహం

మడకశిర: మడకశిర మున్సిపల్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పనితీరు ఏమాత్రం బాగోలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం సాయంత్రం ఆయన మున్సిపల్ అధికారులు, పలువురు కౌన్సిలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారుల పనితీరుపై ధ్వజమెత్తారు. సమస్యలపై స్పందించడం లేదని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తే సహించబోమన్నారు. తాగునీటి సమస్య రాకుండా చూడాలని, వీధిదీపాలు అన్ని చోట్లా వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, కమిషనర్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

మడకశిర మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ఆయన సోమవారం పట్టణంలోని 10, 11వ వార్డుల పరిధిలో రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌సీ నిధులతో అన్ని వార్డుల పరిధిలో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి వీధికి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మడకశిర మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ,కమిషనర్ ప్రభాకర్‌రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభాదాయకం



నవ ధాన్యాల్లోకి గుళికలను కలుపుతున్న దృశ్యం

మడకశిరరూరల్: ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగు రైతుకు లాభాదాయకంగా ఉంటుందని డివిజన్ ప్రకృతి వ్యవసాయం కో ఆర్డినేటర్ రమేష్ తెలిపారు. సోమవారం సింగేపల్లి గ్రామ సమీపంలో రైతు నరసింహమూర్తి పొలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పేడతో తయారు చేసిన గుళికలను నవ ధాన్యాలల్లోకి కలిపి నవధాన్యాల విత్తనాలను వేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగనాథ్, రైతులు పాల్గొన్నారు.

చలివెందులలో ఇఫ్తార్ విందు



హిందూపురం: మండలంలోని చలివేందులలో సోమవారం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తర్వాత గ్రామ పెద్దలు, ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

జేడీఎస్ అభ్యర్థి తిమ్మరాయప్పను గెలిపించండి

పావగడ: సామాజిక న్యాయం, స్వాభిమాన బతుకు కోసం స్థానిక జేడీఎస్ అభ్యర్థి కేఎం తిమ్మరాయప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక వివిధ దళిత సంఘాల నాయకులు కోరారు. తాలూకాలోని బొమ్మతనహళ్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన వివిధ దళిత సంఘాల నాయకుల సభలో లాయర్ నరసింహప్ప మాట్లాడుతూ తాలూకాలో అధిక సంఖ్యలో మాదిగ సామాజిక వర్గం వారు ఉన్నారని, విద్యావంతుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. దళితుల ప్రగతి కోసం తిమ్మరాయప్పను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్నమేడి నాగరాజ్, హొసహళ్లి మంజునాథ్, హనుమంతరాయప్ప, వళ్లూరు నాగేశ్, టీఎన్ పేట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా భూసర్వే

గుడిబండ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వేను పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వీఆర్‌ఓలు, సర్వేయర్లు, వీఆర్‌ఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వేను పక్కాగా చేపట్టి రైతులకు భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రాంభూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫాదర్ ఫెర్రర్ జయంతి



మద్దనకుంటలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అమరాపురం: మండల పరిధిలోని మద్దనకుంటలో స్పందించూ సహాయమందించు కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. సీడీసీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు రూ.24 వేల నగదును ఏటీఎల్ సావిత్రికి అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఫాదర్ ఫెర్రర్ జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఓ చంద్ర తదితరులు ఉన్నారు.